teluguislam.net

# النية

# సంకల్పం

## 1వ అంశం: కర్మల ఫలితమంతా సంకల్పంపై ఆధారపడి ఉంది.

**عن عمر بن الخطاب رضي الله عنه على المنبر قال سمعت رسول الله صلى الله عليه وسلم يقول إنما الأعمال بالنيات وإنما لكل امرئ ما نوى فمن كانت هجرته إلى دنيا يصيبها أو إلى امرأة ينكحها فهجرته إلى ما هاجر إليه**(رواه البخاري)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధిస్తూ ఉండగా తాను విన్నానని హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (ర.అన్హు) చెప్పారు. "ఆచరణలు సంకల్పంపై ఆధారపడి ఉన్నాయి." ప్రతి వ్యక్తికీ అతడు సంకల్పించుకున్నదే ప్రాప్తమవుతుంది. కనుక ఏ వ్యక్తి ఐహిక ప్రాప్తికై హిజ్రత్ చేస్తాడో (వేరొక చోటికి వలసపోతాడో) అతనికి ఇహమే ప్రాప్తిస్తుంది. మరెవరయినా ఒక మహిళను వివాహమాడేందుకు వలసపోతే అతడికి ఆ మహిళే దక్కుతుంది. ఈ విధంగా హిజ్రత్ చేసేవాడు దేని గురించి సంకల్పం చేసుకుంటాడో దాని ఫలమే అతనికి లభిస్తుంది.[1] దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

**عَنْ أبي هُرَيْرَة قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّ اللَّهَ لا يَنْظُرُ إِلَى صُوَرِكُمْ وَأَمْوَالِكُمْ وَلَكِنْ يَنْظُرُ إِلَى قُلُوبِكُمْ وَأَعْمَالِكُمْ**(رواه مسلم كتاب البر)

హజ్రత్ అబూహురైరా (ర.అన్హు) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు. అల్లాహ్ మీ రూపు రేఖలను, మీ ధనాన్ని (దాని పరిమాణాన్ని) చూడదు, పైగా ఆయన మీ మనసులను, ఆచరణలను (అందలి చిత్తశుద్ధిని) చూస్తాడు.[2] దీనిని ముస్లిం ఉల్లేఖించారు

---

1. సహీహ్ బుఖారీ
2. సహీహ్ ముస్లిం- కితాబుల్ బిర్రీ వస్సీలతు